క్లుప్తంగా

నెహ్రూనికేతన్‌లో వరల్డ్ అబాకస్ డే



తెనాలిఅర్బన్: ప్రపంచ వేగ గణిత దినోత్స వాన్ని(వరల్డ్ అబాకస్ డే) బోసురోడ్డులోని నెహ్రూనికేతన్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు అబాకస్ డే అక్ష రాలు ప్రతిబింబించేలా ప్రదర్శన నిర్వహిం చారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ దాసరి మురళీకాంత్, పలువురు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



కొల్లిపర: దాతల తోడ్పాటు, ప్రభుత్వం సమ కూరుస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకో వాలని మున్నంగి కాంప్లెక్స్ పాఠశాల చైర్మన్ అప్పారావు అన్నారు. మంగళవారం మండ లంలోని మున్నంగి గ్రామంలో మండల పరి షత్ ప్రాథమిక పాఠశాల(ఆర్)లో విద్యార్థు లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యాకానుక ఇచ్చి విద్యావ్యాప్తిని ప్రోత్సహి స్తోందన్నారు. స్కూల్ టీచర్ల వితరణతో గుర్తింపు కార్డులు సమకూర్చడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయుడు రాము, ఉపాధ్యాయులు సోమరౌతు లక్ష్మీకమల, విద్యాకమిటీ చైర్మన్ సామ్రాజ్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాధిక్‌కు ఉత్తమ సేవా అవార్డు



తెనాలిఅర్బన్: లండ న్‌కు చెందిన హర్‌వర్డ్ వరల్డ్ రికార్డు సంస్థ వారు తెనాలికి చెందిన షేక్ సాధిక్‌ను ఉత్తమ సేవా అవార్డుకు ఎం పిక చేశారు. ఇతడు యంగ్ జనరేషన్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించి అనేక సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అందుకు గాను హర్‌వర్డ్ వరల్డ్ రికార్డు సంస్థ వారు సేవా అవార్డు ఎంపిక చేసి దానికి సంబంధిం చిన బంగారు పతకం, సర్టిఫికెట్లను మంగ ళవారం పంపినట్లు సాధిక్ తెలిపారు.

కావ్య సంకలనంలో ప్రజ్ఞాచారి పద్యాలు



తెనాలి: రూరల్ మం డలం కొలకలూరుకు చెందిన జాతీయ అం బేడ్కర్ అవార్డుగ్రహీత నూతక్కి పూర్ణప్ర జ్ఞాచారి ఆకలి శీర్షికతో రాసిన పద్యాలు ఆధునిక ఆంధ్ర అష్ట దిగ్గజక వుల భువన విజయం సంకలనంలో ప్రచుర ణకు ఎంపికైంది. ప్రతిష్టాత్మకంగా తీసుకొ స్తున్న ఈ కావ్య సంకలనం ఆవిష్కరణ సం దర్భంగా ఈనెల 15వ తేదీన హైద రాబాద్‌లోని సూరారం విశ్వబ్రాహ్మణ కల్యాణ మండపంలో వేదికపై ప్రజ్ఞాచారిని సత్కరించనున్నట్లు నిర్వహణ కమిటీ తెలియ జేసింది. ×మధురకవి× నూతక్కి ఆబ్రహం కుమారుడైన ప్రజ్ఞాచారి మాట్లా డుతూ విలువ కలిగిన సాహిత్యానికి ఎక్క డైనా, ఎప్పుడైనా తగిన గౌరవం లభిస్తోం దని చెప్పారు. తనను సాహితీరంగంలో ప్రోత్సహించిన తన తండ్రికి నివాళులర్పి స్తూ, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలి యజేశారు. తన సాహిత్యంతో పలు అవార్డులను స్వీకరిస్తున్న ప్రజ్ఞాచారిని గ్రామస్తులు, ఎమ్మార్పీయస్ నాయకులు అభినందించారు.

మత్తు పదార్థాలను నియంత్రించాలి

ఐద్వా నేతల డిమాండ్

తాడేపల్లిరూరల్: మద్యం, మత్తు పదార్థాలను నియంత్రించాలని నిపుణులతో కమిషన్ ఏర్పా టు చేయాలని ఐద్వా నేతలు డిమాండ్ చేశారు. హింసపై మహిళల పోరుయాత్రలో భాగంగా మంగళవారం తాడేపల్లి ముగ్గు రోడ్డుకు చేరుకున్న సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ మహి ళలపై, చిన్నారులపై హింస రోజురోజుకూ పెరుగుతోందని, నిరోధించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రెజ్లర్లపై ఢిల్లీలో జరిగిన సంఘటన మరవక ముందే మణిపూర్‌లో కుకి తెగ కు చెందిన గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడం సిగ్గుచేటన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాల అధ్యయనానికి నిపుణులతో కమిటీ ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసకుమారి, జిల్లా అధ్యక్షులు కె.పద్మ, పట్టణ అధ్యక్షురాలు డి. విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి అరుణ ఉన్నారు.

తెనాలిలో 11న మెగా జాబ్‌మేళా



జాబ్‌మేళా బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: తన శాసనసభ నియోజకవర్గంలోని నిరు ద్యోగ యువతీయువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే భావనతో ఏటా నిర్వహిస్తున్నట్టే ఈ ఏడాది కూడా ప్రముఖ కంపెనీలతో మెగా జాబ్‌మే ళాను చేపడుతున్నట్టు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకు మార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెం ట్ అండ్ ట్రెనింగ్ విభాగం, ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీ సంయుక్తంగా ఈనెల 11వ తేదీన మెగా జాబ్‌మే ళాను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏఎస్ఎన్ డిగ్రీ కాలేజీలో ఆరోజు ఉదయం 9 గంటల్నుంచి జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. తొలుత కాలేజీ ఆవరణలో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ విభాగం, స్థానిక నాయకులతో కలిసి మెగా జాబ్‌మేళా బ్రోచర్లను ఎమ్మెల్యే శివకుమార్ ఆవిష్కరించారు. అనంతరం వివరాలను తెలియజేశారు. జాబ్‌మేళాలో 30 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలను నిర్వహిస్తారని చెప్పారు. వారికున్న ఖాళీలు, అవకా శాల ప్రకారం 1086 మందికి ఉద్యోగ అవకాశాలను కల్పించవచ్చని చెప్పారు. గడప గడపకు వైఎస్సార్ కార్యక్రమంలో భాగంగా తాను నియోజకవర్గంలో పర్యటించినపుడు చదువుకున్న యువతీయువకుల నిరుద్యోగ సమస్య తన దృష్టికి వచ్చిందన్నారు. ఏటా వివిధ కంపెనీలను ఆహ్వానించి జాబ్‌మేళా లను నిర్వహిస్తూ యువతకు ఉపాధిని కల్పించాలని నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తిపై ఏటా ఇదే కాలేజీలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రామ్‌చంద్ మాట్లాడుతూ పదోత రగతి నుంచి ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరిం గ్ చదివి, ఉద్యోగం లేని తెనాలి, పరిసరాల్లోని నిరుద్యోగులు జాబ్‌మేళాలో పాల్గొనవచ్చని చెప్పారు. అభ్యర్థులు ముందుగా రిజిస్ట్రేషను చేసుకోవాలని వివరాలకు : 7893789361/ 6304292828 నంబర్లను సంప్రదించాలని ట్రెనిం గ్ విభాగం ప్రతినిధులు సూచించారు. మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అత్తోట నాగవేణి, కౌన్సిలరు అన్నా బత్తుని పద్మజ, పార్టీ నేతలు మైలా భానుప్రసాద్, అక్కిదాసు కిరణ్‌కుమార్, కొలకలూరి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

బీసీ కాలనీ ప్రధాన రహదారికి మోక్షం


బీసీ కాలనీ ప్రధాన రహదారి (నాడు)


బీసీ కాలనీ ప్రధాన రహదారి (నేడు)

తెనాలి: పట్టణ బీసీ కాలనీ ప్రధాన రహదారి రూపు రేఖలు మారాయి. అక్కడున్న సిమెంటు రహదారి ధ్వంసమై ఏళ్లు గడిచినా పునర్నిర్మాణానికి నోచుకో లేదు. బుర్రిపాలెం రోడ్డు పక్కన గల ఆ కాలనీ మొత్తానికి అదే కీలకమైన రోడ్డు. ఎగుడు దిగుడు రహదారిలో నిత్యం రాకపోకలు కాలనీవాసులకు సమస్యాత్మకంగా ఉండేది. రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదార్లు, సైకిల్ వినియోగించేవారు మరింత ఇబ్బందులు పడుతుండేవారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ కాలనీలో పర్యటించినపుడు స్థానికులు రోడ్డు సమస్యను ప్రధానంగా ప్రస్తావిం చారు. అప్పటికప్పుడు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే హామీనిచ్చారు. ఆయన ఆదేశాలపై మున్సిపల్ ఛైర్ పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, కమిషనర్ ఎం .జస్వంతరావు రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసు కున్నారు. నాలుగో వార్డు పరిధిలోని ఆ రోడ్డును 15వ ఆర్థిక సంఘం నిధులు నిర్మించటానికి కౌన్సిల్ ఆమోదం పొందారు. ఫలితంగా రూ.17.40 లక్షల వ్యయంతో నూతనంగా సిమెంటు రహదారిని నిర్మించారు. దీనిపై కాలనీవాసుల్లో హర్షం వ్యక్తమ వుతోంది.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

11వ అదనపు జిల్లా న్యాయమూర్తి మాలతి



తెనాలిరూరల్: జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చుకోవాలని మండల న్యాయసేవాధి కార సంస్థ చైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. మాలతి సూచించారు. సెప్టెంబర్ 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం ఆమె ప్రకటనల విడుదల చేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నిర్వహించనున్న అదాలత్‌లో కేసులు రాజీ అవడం ద్వారా కక్షిదారులకు ఆర్థిక పరంగానూ వెసులుబాటు కలుగుతుందని, కోర్టుల్లో ఉన్న కేసులనూ రాజీ చేసుకోవచ్చని తెలిపారు. కేసుల లిటిగేషన్ విపరీతంగా పెరగడం వల్ల వాటిని పరిష్కరించే దిశలో లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సివిల్ కేసులు ఏ దశలో ఉన్నా పరిష్కరించుకోవచ్చని సూచిం చారు. రాజీ కాదగిన సివిల్, క్రిమినల్, ప్రి లిటిగేషన్, వాహనాలు, బ్యాంకులు, బీఎస్ఎన్ఎల్ కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. ప్రజలందరూ న్యాయశాఖ ఇచ్చిన లోక్ అదాలత్‌ను వినియోగించుకోవచ్చన్నారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యమివ్వాలి

తాడికొండ: ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కొని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వ యకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మంగళ వారం తాడికొండ మండల పరిషత్ కార్యాలయం లో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పీఎం అజయ్ పథకం కింద ఎస్సీ రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ప్రజారోగ్యం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధా న్యతనిస్తుందని, మరుగున పడిన ప్రకృతి వ్యవసా యాన్ని వెలుగులోకి తీసుకొచ్చేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం వ్యవసాయంలో పురుగుమందులు వాడకం పెరగడంతో పంట దిగుబడులు పెరిగినా ప్రజలకు రోగాలు తప్పడం లేదన్నారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్‌లు కొమ్మూరి కనకారావు, మధుసూదనరావులు మాట్లాడుతూ మిర్చి పంటలో అధిక పురుగుమందుల వాడకం పెరిగిన కారణంగా కారం ద్వారా హానికారక రోగాలు ప్రజల వద్దకు దరిచేరుతున్నాయన్నారు. ప్రజల్లో రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎం తైనా ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం నూరుశాతం రాయితీపై ఎరువులు, పురుగుమం దులు, విత్తనాలను అందజేసి ప్రోత్సహిస్తుంద న్నారు. అనంతరం అతిథులతో కలిసి జెడ్పీ చైర్‌ప ర్సన్ దంపతులు ఎస్సీ రైతులకు విత్తనాల కిట్లను పం పిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తేళ్ల ప్రేమకుమారి, ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీ ఎం ఎ రాజకుమారి, వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, నిడుముక్కల, కం తేరు సర్పంచ్‌లు మాదాసు రత్నకుమారి, బెజ్జం మహేష్‌బాబు, ఎంపీడీవో అత్తోట దీప్తిపాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేత


బస్‌పాస్‌లు అందుకున్న డాన్‌బాస్కో విద్యార్థులతో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ప్రతినిధులు

మంగళగిరి: యర్రబాలెంలోని డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. రోటరీ జిల్లా 3150 గవర్నర్ బూసి రెడ్డి శంకరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థు లకు బస్ పాస్‌లు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డాన్‌బాస్కో ఉన్నత పాఠశాలకు వివిధ గ్రామాల నుంచి వచ్చే 260 మంది విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళ గిరి ఆధ్వర్యంలో ఉచితంగా బస్‌పాస్‌లు అందజే యడం అభినందనీయమని కొనియాడారు. డాన్ బాస్కో హెచ్‌ఎం ఫాతిమా మాట్లాడుతూ గతంలో తమ ఉన్నత పాఠశాల కేవలం వికలాంగ బాలబాలి కల కోసమే స్థాపించడం జరిగిందని, అధిక శాతం పోలియోతో బాధపడే పిల్లలే ఉండేవారన్నారు. నాలుగు దశాబ్దాలుగా రోటరీ వారు నిర్వహించిన పోలియో నిర్మూలన కార్యక్రమాల వల్ల నేడు ఒక్క పోలియో విద్యార్థి కూడా లేరన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు అందె రేవంత్ మాట్లా డుతూ మంగళగిరి ప్రాంతంలోని మరి కొందరు విద్యార్థులకు కూడా ఏపీఎస్ఆర్టీసీ వారి బస్‌పాస్ లను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్య దర్శి గాజుల శ్రీనివాసరావు, కోశాధికారి నూతల పాటి వెంకటేశ్వరరావు, ప్రాజెక్ట్ చైర్మన్ డాక్టర్ వం శీకృష్ణ, పూర్వ అధ్యక్షులు డాక్టర్ అనిల్ చక్రవర్తి, డైరెక్టర్లు అందె మురళీమోహనరావు, కాపరౌతు సుందరయ్య, పారేపల్లి నిరంజన్ గుప్తా, మాజేటి వంశీకృష్ణ, బట్టు వెంకటేశ్వరరావు, తుళ్లిమిల్లి రామ కృష్ణ, కొతరపు వేణుగోపాల్ పాల్గొన్నారు.

జ్యోతిష్య పండితుడు శర్మదకు సత్కారం

తెనాలి: పట్టణానికి చెందిన విశ్రాంత ఆంధ్రోపాధ్యా యులు, జ్యోతిష్య పండితుడు శర్మదను మంగళ వారం బ్రాహ్మణపరిషత్, తెనాలి కార్యాలయంలో సత్కరించారు. జ్యోతిష్య శాస్త్రంలో చేస్తున్న సేవ లను కొనియాడారు. అఖిల భారతీయ బ్రాహ్మణ మహాసంఘం ఆధ్వర్యంలో ఈనెల 6న ఏలూరులో జరిగిన జరిగిన గురుపురస్కారాల్లో రాష్ట్ర దేవదాయ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్, మహాసంఘం అధ్యక్షుడు ఇంద్రకంటి ప్రసాద్‌శర్మ చేతులమీదుగా శర్మదకు జ్యోతిష్యరత్న, కవితా భారతి బిరుదులను ప్రదానంచేసి సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపరిషత్ ఆయన స్వస్థల మైన తెనాలిలో సత్కరించారు. పరిషత్ ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమశర్మ, అధ్య క్షుడు పరాశరం వెంకట రామగోపాల్, వడ్లమాని ఉమామహేశ్వరరావు, వంగల మాధవరావు, త్రిపు రారిభట్ల దత్తు, చెన్నాప్రగడ శ్రీనివాస్, దావులూరి శ్యాం, కావూరి సత్యనారాయణ, మాగంటి శాస్త్రి, లక్కరాజు లక్ష్మణరావు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

తెనాలిరూరల్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధన లను పాటించాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ తోట రాఘవరావు తెలిపారు. తెనాలి మార్కెట్ యార్డులో వాహన దారులతో మంగళవారం ఆయన మాట్లాడారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, యూనిఫాం ఖచ్చితంగా ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదా లను నివారించవచ్చని చెప్పారు. ఆయన వెంకట ఏఎంవీఐ మధుసూదనరావు ఉన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం


తాడేపల్లిరూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పెనుమాక కృష్ణాయపాలెం రహదారి విస్తరణ పనులను నగర పాలక సంస్థ అధి కారులు మంగళవారం నుంచి చేపట్టారు. ఉండవల్లి నుంచి పెనుమాక మీదుగా కృష్ణాయపాలెం వెళ్లేం దుకు ప్రత్యామ్నాయంగా పెనుమాక శివారు నుంచి హిందూ బరియల్ గ్రౌండ్ మీదుగా రావిచెట్టు సెం టర్ వరకు మరో రహదారిని నిర్మించేందుకు గతం లో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కార్పొరేషన్ నుంచి రూ. కోటి కేటాయించి సుమారు 800 మీటర్ల పొడవున బీటీ రోడ్ నిర్మించనున్నారు. మార్గం మధ్యలో కొన్నిచోట్ల రోడ్డు ఆక్రమణలకు గురికావడంతో వాటిని తొలగించి పనులు చేపట్టి నట్లు డీఈ కృష్ణారెడ్డి తెలిపారు. కృష్ణాయపాలెం మీదుగా అమరావతి వెళ్లేవారు ఈ మార్గంలో వెళ్ల వచ్చని దానివల్ల పెనుమాక ప్రాంతంలోని వైఎస్సా ర్‌సెంటర్, బొడ్డురాయి సెంటర్‌లతో పాటు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ తగ్గుతుందని తెలిపారు.

దివ్యాంగులకు అన్నదానం

మంగళగిరి: నగరంలోని ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్షన్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులకు, పేదలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ట్రస్ట్ సెక్రటరీ గరికముక్కు డేవిడ్ మాట్లాడుతూ తన కుమారుడు జాన్సన్ పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులు, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైట్స్ అండ్ యాక్షన్ రాష్ట్ర కార్యదర్శి కారుమంచి రామారావు, సీపీఐ నాయకులు గంజి వెంకయ్య, అంబేద్కర్ ఆర్మీ ట్రస్ట్ సభ్యులు బూసి గోవిందరాజు, బీసీ నాయకులు గొర్రె నాగేశ్వరరావు, దళితనాయకులు బియ్యపు యాకోబు, పాస్టర్ మెషీక్, శేఖర్, కోటి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి

ఈఆర్‌ఓ లలిత కుమారి



మంగళగిరి: కార్పొరేషన్ పరి ధిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌ఓ) లలిత కుమారి సూచించారు. నగరంలోని కొత్తపేటలో ఓటర్ల నివాసం ఉండే డోర్ నెంబర్లలో తప్పులను ఏఈఆర్‌ఓ, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ హేమమాలినితో కలసి పరిశీలించారు. ఈఆర్‌ఓ లలితకుమారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఒక వజ్రా యుధం వంటిదన్నారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడుతుందన్నారు. ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకునేందుకుగానూ ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను రూపొందిం చినట్లు తెలిపారు. ఈ యాప్ ద్వారా ఓటర్ సేవలు, సదుపాయాలు ప్రజ లకు అందుబాటులో ఉంటాయన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో పేదలకు మెరుగైన వైద్యం


అన్నవరం గ్రామంలో ఇంటి వద్దనే దీర్ఘకాలిక రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ప్రియాంక

అన్నవరం (కొల్లిపర): గ్రామీణ ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దనే రోగులకు, దీర్ఘకా లిక రోగులకు ఉచితంగా పేదలకు మెరుగైన వైద్యసే వలు, మందులు అందిస్తున్నామని డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. మండలంలోని అన్నవరం గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్య క్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో వైద్యా ధికారి 113 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, అంగన్ వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు మరియు బీపీ. షుగర్ వ్యాధి గ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అం దజేశారు. గ్రామంలోని సుమారు 7 మంది దీర్ఘకా లిక రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి రోగుల ఆరోగ్య పరిస్థి తులు తెలుసుకుని మందులు అందజేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రస్తుతం కళ్ళకలకలు ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాతావరణంలో మార్పులు, వర్షాలు కారణంగా వచ్చు వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగు నీరు గోరు వెచ్చగా ఉంచుకుని తాగాలని సూచించారు. కార్యక్రమంలో 104 సిబ్బంది బొమ్ము కోటిరెడ్డి, హెచ్.వి. భాగ్యలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ గం గవరపు శ్రీనివాసరావు, ఎం.ఎల్.హెచ్.పి షేక్ జానీ బేగం, సచివాలయ ఆరోగ్యకార్యదర్శి ఆదిలక్ష్మి, అం గన్‌వాడీ , ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌పై అవగాహన


మాట్లాడుతున్న జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ చంద్

తెనాలిఅర్బన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయు ష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంపై అం దరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా నోడల్ అధికారులు డాక్టర్ టి.వినిల్, డాక్టర్ సురేష్‌చంద్‌లు సూచించారు. తెనాలి జిల్లా వైద్యశాలలో ఆయు ష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమంపై మంగ ళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లో పేర్లు నమోదు చేయించుకుని, ప్రభుత్వం కేటాయించిన డిజిటల్ నంబర్‌ను భద్రపరుచుకోవాలని సూచించారు. దీని వల్ల దేశంలోని ఏ ప్రాంతంలో అయిన డిజిటల్ నంబర్ తెలియజేసి చికిత్స పొందవచ్చని చెప్పారు. అలాగే ప్రతి వ్యక్తి యొక్క అనారోగ్య, చికిత్స వివరాలు కూడా యాప్‌లో పొందుపర చడం జరుగుతుందన్నారు. ఇలా చేయడం వల్ల రోగిపై వైద్యునకు అవగాహన రావడంతో పాటు గతంలో అందించిన చికిత్స వివరాలు కూడా వైద్యులకు తెలిసే అవకాశం ఏర్పాడుతుంద న్నారు. తద్వారా రోగికి మెరుగైన వైద్యం అందే అవకాశం ఉందని చెప్పారు. సమావేశంలో స్టాఫ్ కో–ఆర్డినేటర్ సుశీల, డిస్ట్రిక్ నోడల్ మేనేజర్ ప్రదీప్, ప్రత్తిపాడు, కొల్లిపర, పొన్నూరు, సత్తెన పల్లిలోని ప్రభుత్వ వైద్యశాలల వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సమాజ చైతన్య బావుటాలు జాన్సన్ రచనలు


జాన్సన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వేణు గోపాలరావు, కృష్ణ ప్రభృతులు


జాన్సన్ చిత్రపటం వద్ద ప్రముఖులు, కుటుంబ సభ్యుల నివాళి

తెనాలి: ప్రముఖ కవి, నాటక, సినీ రచయిత మోదుకూరి జాన్సన్ రచనలు ప్రజా చైతన్య బావు టాలు...సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ఆయన వివిధ ప్రక్రియల్లో రచనలు చేశారని మంగళవారం జరిగిన 89వ జయంతి సభలో పలువురు స్మరించుకున్నారు. ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. తెనాలికి చెందిన మోదుకూరి జాన్సన్ జయంతి సభను మోదుకూరి జాన్సన్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త పేటలోని అదితి గ్రాండ్ హోటల్‌లో నిర్వహించారు. సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటూరు కృష్ణ అధ్యక్షత వహించారు. తెనాలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మండలపు వేణుగోపాలరావు మాట్లా డుతూ తెనాలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసిన జాన్స న్, సినీరంగానికి వెళ్లి, తన ప్రతిభతో చిరస్మరణీ యుడైనట్టు గుర్తుచేశారు. గుర్రం జాషువా విజ్ఞాన సమితి కార్యదర్శి పినపాటి రవికుమార్ మాట్లా డుతూ నాటక రచయితగా, సినీ పాటలు, సంభా షణల రచయితగా జాన్సన్ లబ్ధప్రతిష్టుడని చెప్పారు. న్యాయవాది మేకల రవికుమార్ తన ప్రసంగంలో నాటకరంగం నుండి సినీరంగానికి ఎదిగిన జాన్సన్‌ను స్ఫూర్తిప్రదాతగా చెప్పారు. తాము అడిగిన వెంటనే తెనాలి బండ్‌పై జాన్సన్ విగ్రహ ప్రతిష్ఠకు అంగీకారం తెలిపిన ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు గుంటూరు కృష్ణ ధన్య వాదాలు తెలియజేశారు. సహజకవి అయినాల మల్లేశ్వరరావు, కనపర్తి బెన్‌హర్, అరసం జిల్ల అధ్య క్షుడు చెరుకుమల్లి సింగారావు, న్యాయవాదులు కం చర్ల చంద్రశేఖర్, సోలా శంకర్, కంచర్ల కోటేశ్వర రావు, మూల్పూరు లాజర్, కొమ్ము అబ్రహాం లిం కన్ పాల్గొన్నారు. తొలుత జాన్సన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ప్రయోగాత్మక రచయిత మోదుకూరి జాన్సన్

తెనాలి: 'నటనాలయం' సృష్టికర్త, అగ్నికవి, కాకి కవిగా గుర్తింపు పొందిన ప్రముఖ కవి, రచయిత మోదుకూరి జాన్సన్ 89వ జయంతి సభను మంగళ వారం సాయంత్రం స్థానిక పెన్షనర్స్ సంఘ భవనం లో నిర్వహించారు. ఆచార్య నాగార్జున యూనివ ర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ పీజే రత్నాకర్ అధ్యక్షత వహించారు. ఒక సామాన్య కుటుంబంలో జన్మిం చిన జాన్సన్, నటనాలయం నాటకంతో ఆ రంగం లో కొత్త ఒరవడిని సృష్టించినట్టు డాక్టర్ రత్నాకర్ చెప్పారు. తన అసమాన ప్రతిభతో సినీరంగానికి ఎదిగారని అన్నారు. నిమ్న, అణగారిన జాతుల ఆవేదనను కాకి గేయంలో వర్ణించినట్టు గుర్తు చేశారు. కావ్యాన్ని స్త్రీరూపంగా కాకుండా పురుష రూపంలో వర్ణించటం ద్వారా ప్రయోగాత్మక రచయి తగా జాన్సన్ నిలిచారని వివరించారు. సినిమాల్లో సంభాషణలు, పాటలు వినగానే జాన్సన్ రచిం చినట్టు తెలిసిపోయేంత ప్రత్యేకత ఆయన కలంలో ఉందన్నారు. జాన్సన్ జీవిత విశేషాలను గురించి వక్తలు డాక్టర్ వల్లూరి రామారావు, సీనియర్ ఏపీపీ సుద్దపల్లి సుకుమార్, విశ్రాంత చీఫ్‌ఇంజినీరు పొన్నెకంటి కరుణాకర్, డాక్టర్ కొత్తపల్లి రాజకు మార్, పినపాటి రవికుమార్, కొండముది రమేష్, న్యాయవాది ఇందుపల్లి రాజారామ్, సుద్దపల్లి ముర ళీధర్, దారివేముల అనిల్‌కుమార్, కుటుంబస భ్యులు మోదుకూరి లీలాగురుమోహన్, గురుదేవ్, శైలేంద్ర పాల్గొన్నారు. ముందుగా జాన్సన్ చిత్రప టం వద్ద నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన మండ్రపాటి అజిత్(21)

కొల్లిపర: కొల్లిపర నుంచి హనుమాన్‌పాలెం గ్రామా నికి వెళ్లే కృష్ణా నది కరకట్ట రహదారిపై మంగళ వారం ప్రమాదవశాత్తు ఇసుక లారీ బైకు ను ఢీ కొనడంతో యువకుడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటపై ఎస్ఐ రవీంద్రరెడ్డి తెలిపిన వివరాల మేరకు చివలూరు గ్రామానికి చెందిన యండ్రపాటి అజిత్(21) తన బాబాయ్ కుమారైను కొల్లిపరలో ని కృష్ణానదిలో వరద నీరు చూపించి తిరిగి చివలూరు గ్రామానికి వస్తుతుం డగా ఇసుక లారీ కరకట్టపైకి వచ్చిన తరువాత ప్రమాదవశాత్తు బైకు ఢీ కొట్టడంతో బైకు పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 ద్వారా స్థానిక ప్రాథమిక వైద్య శాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే అజిత్(21) మృతి చెందినట్లు వైద్యులు తెలిపి న్నట్లు ఎస్ఐ తెలిపారు. అజిత్ టైల్స్ పని చేసుకుంటు జీవిస్తున్నాడు. తన వెంట వచ్చిన చెల్లికి స్వల్పంగా గాయాలతో బయట పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బోరు పంపునకు మరమ్మతులు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని ప్రకా ష్‌నగర్‌లో బోరు పంపునకు మంగళవారం మరమ్మ తులు నిర్వహించారు. పంపు మరమ్మతులకు గురై తాగునీరు రావడంలేదని ఎమ్మెల్యే కార్యాలయానికి స్థానికులు వాట్సప్ ద్వారా సమాచారం అందిం చారు. ఎమ్మెల్యే కార్యాలయం నుంచి నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. గంట వ్యవధిలో ప్రకాష్‌నగర్‌లోని బోరు పంపునకు మరమ్మతులు నిర్వహించారు.